కవర్ స్టోరీ

# వెయ్యండి నెయ్యి




నెయ్యి... మాట వింటేనే భారతీయులకు నోరూరిపోతుంది.
ప్రాంతంతో పనిలేదు, అస్తిత్వంతో పోలిక లేదు. పొగలు కక్కే అన్నానికి తోడు ఇంకేమీ లేకపోయినా...
ఓ చుక్క నెయ్యి జోడిస్తే అది పంచభక్ష్య పరమాన్నాలకు పర్యాయపదంగా మారిపోతుంది.
ఆహారంలోనే కాదు అగ్నిదేవత ద్వారా తన ఇష్టదేవతలను ప్రసన్నం చేసుకోవాలని అనుకునే భక్తులకు,
హోమగుండంలో వేసి పదార్థాలు భగ్గున మండుతూ స్వాహాదేవికి చేరాలంటే ఘృతమే ఆధారం.
ఒక్కో ఇంధనం ఇచ్చే వెలుగు ఒక్కోలా ఉంటుంది. దాని నుంచి వెలువడే కాంతి, సువాసనలు వేర్వేరు
అనుభూతులను ఇస్తాయి. వీటిలో నెయ్యిదే పైచేయి అని నమ్ముతారు. అందుకే నెయ్యితో పెట్టే దీపం శ్రేష్ఠమని చెబుతారు.
ఇక నైవేద్యాల సంగతైతే చెప్పనక్కర్లేదు. కొన్ని ఆలయాల పేరు వినగానే గుర్తుకు వచ్చే ప్రసాదాల నుంచి ఇంటి దగ్గర
చేసుకునే నైవేద్యాల వరకు నేతికి ఎంత ప్రాధాన్యత ఉందో మనకు తెలుసు.
మన భౌతిక జీవనానికి ఆలంబన అయిన ఆహారంలోను, ఆధ్యాత్మిక జీవితాన్ని
సూచించే ధూపదీపనైవేద్యాలలోనే కాదు... వైద్యంలోనూ నెయ్యికి ఉన్న ప్రాశస్త్యం అంతా ఇంతా కాదు.
ఎంత చెప్పుకొన్నా తరగని నేతి పురాణాన్ని ఓసారి తల్చుకుందాం!

... కె.సహస్ర